# తిరుపతిలోని టిటిడి కళాశాలలకు స్వయంప్రతిపత్తి హోదా



## - పదేళ్లు స్వయంగా నిర్ణయాలు
## టిటిడి జెఇఒ సదాభార్గవి

**తిరుమల,జనవరి 19ప్రభాతవార్తప్రతినిధి:** ధార్మికసంస్థ తిరుమలతిరుపతిదేవస్థానంకు సంబంధించిన తిరుపతిలోని పద్మావతి మహిళ డిగ్రీ,పిజి కళాశాల, ఎస్వీఆర్ట్సు కళాశాలతోబాటు ఎస్‌జిఎస్ ఆర్ట్సు కళాశాలలకు స్వయంప్రతిపత్తిహోదా(అటానమస్) మంజూరైంది. టిటిడి విద్యాసంస్థల్లో నాణ్యమైన విద్యాప్రమాణాలు, కళాశాలల అభివృద్ధి, విద్యార్థుల్లో నైపుణ్యం పెంపు తదితర అంశాలపై అనుసరిస్తున్న విధానాన్ని పరిశీలించిన యూజిసి ఈ మేరకు తిరుపతిలోని మూడు కళాశాలలకు స్వయంప్రతిపత్తిహోదా నిచ్చింది. టిటిడి జెఇఒ సదాభార్గవి, సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవి, విద్యాశాఖాధికారి డాక్టర్ ఎం.భాస్కర్‌రెడ్డి, టిటిడి విద్యాసంస్థల సలహాదారుడు మోహన్‌రెడ్డితో కలసి ఈ వివరాలను శుక్రవారం మధ్యాహ్నం తిరుపతిలోని పద్మావతి విశ్రాంతి భవనంలో వెల్లడించారు. ధార్మికసంస్థ టిటిడి విద్య,వైద్యంపై ప్రత్యేక దృష్టిసారించిందన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన జరిగేలా చూస్తుండటంతో మంచి ఫలితాలు వస్తున్నాయన్నారు. తిరుపతిలోని పద్మావతి మహిళ డిగ్రీ,పిజి కళాశాల, ఎస్జీఎస్ఆర్ట్సు కళాశాల, ఎస్వి ఆర్ట్సు కళాశాలకు యూనివర్సిటీ గ్రాంట్ కమిషన్ 10సంవత్సరాల పాటు స్వయంప్రతిపత్తి హోదా మంజూరుచేయడం శుభపరిణామమన్నారు. టిటిడి 33 విద్యాసంస్థలను నిర్వహిస్తోందని, ఇందులో మూడు విద్యాసంస్థలకు అటానమస్ హోదా లభించిందన్నారు. విద్యాప్రమాణాలు మరింత మెరుగుపరచడం, కళాశాలలను మరింతగా అభివృద్ధిచేయడానికి స్వతహాగా నిర్ణయాలు తీసుకునే అవకాశం కలిగిందన్నారు. విద్యావిధానం, పరీక్షల నిర్వహణ, పోటీ ప్రపంచాన్ని ఎదుర్కొనేలా సిలబస్‌లో మార్పులు చేసుకోవడానికి వీలవుతుందన్నారు. తద్వారా విద్యార్థుల్లో ఒత్తిడి తగ్గుతుందన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా సామాజిక సేవా దృక్పథంతో విద్యాబోధన, ఆధునిక సాంకేతికత ఆధారంగా కోర్సుల నిర్వహణ,మెమరీ బేస్డ్ విద్యావిధానం ఏర్పాటుకు వెసలుబాటు కలుగుతుందన్నారు. ప్రాంగణ ఎంపికలకు ప్రపంచస్థాయి సంస్థలు ముందుకు వస్తాయని వివరించారు. ఎస్వీఆర్ట్సు కళాశాలకు 2022 సెప్టెంబర్ 13న న్యాక్ ఏప్లస్ గుర్తింపు లభించగా, పద్మావతి డిగ్రీ,పిజి కళాశాలకు 2022లో న్యాక్ ఏప్లస్‌గుర్తింపు పొందిందన్నారు. ఎస్‌జిఎస్ ఆర్ట్సు కళాశాలకు 2023 మార్చి 30న న్యాక్ ఏప్లస్ గుర్తింపు లభించిందన్నారు. ఈ సందర్భంగా టిటిడి జెఇఒ సదాభార్గవి, డిఇఒ భాస్కర్‌రెడ్డి, కళాశాలల ప్రిన్సిపాళ్ళు డాక్టర్ టి.నారాయణమ్మ, డాక్టర్ వేణుగోపాల్‌రెడ్డి, మహాదేవమ్మ,కళాశాలల అధ్యాపక బృందాన్ని టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి ప్రత్యేకంగా అభినందించారు.

# తిరుమల సమాచారం

## అయోధ్య భక్తులకు తిరుమల లడ్డూలు



**తిరుమల,జనవరి 19ప్రభాతవార్తప్రతినిధి:** అయోధ్యలో రామమందిరంప్రారంభోత్సవం వేళ ,భక్తిపూర్వకమైన మహత్తర కార్యక్రమానికి హాజరయ్యే భక్తులకు పంపిణీ చేసేందుకు తిరుమల వెంకన్న చిన్నలడ్డూలు సిద్దమైన విషయం విదితమే. ఈ లక్ష చిన్నలడ్డూలను 350 బాక్సుల్లో శుభ్రంగా ప్యాక్‌చేసి శుక్రవారం సాయంత్రం ప్రత్యేక వాహనంలో తిరుమల నుండి అయోధ్యకు పంపారు. ఈ కార్యక్రమాన్ని టిటిడి ఇన్‌ఛార్జి ఇఒ వీరబ్రహ్మాం, సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవి, పోటు ఏఇఒ శ్రీనివాసులు లడ్డూలను అయోధ్యకు పంపారు.

## వెంకన్న సేవలో ప్రముఖులు



**తిరుమల,జనవరి 19ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ తిరుమల శ్రీవేంకటేశ్వంˇస్వామిని శుక్రవారం వేకువజామున పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. కర్నాటక హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ప్రసన్న బి.వరాలే. గుజరాత్‌మంత్రి మోహన్‌భాయ్ బావాలియా, తెలంగాణా ఎమ్మెల్యే సంజయ్ కుమార్ వేర్వేరుగా ఆలయంలోనికి చేరుకున్నారు. దేవదేవుని ఆశీస్సులతో ప్రజలకు శుభాలు కలగాలని, అందరూ సంతోషంగా ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు. స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## రాష్ట్ర ప్రజలకు శుభాలు కలగాలి
### - శ్రీవారి సేవలో సిఎస్ డాక్టర్ జవహర్‌రెడ్డి

**తిరుమల,జనవరి 19ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో రాష్ట్రప్రజలకు శుభాలు కలగాలని, అందరూ సంతోషంగా ఉండాలని స్వామివారిని ప్రార్థించినట్లు రాష్ట్రప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి తెలిపారు. తిరుమలేశుని దర్శనంతో మనసు ప్రశాంతంగా ఉంటుందన్నారు. శుక్రవారం వేకువజామున ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి దంపతులు ఆలయం వద్దకు విచ్చేశారు. వీరికి టిటిడి ఇన్‌ఛార్జి ఇఒ వీరబ్రహ్మాం, డిప్యూటీ ఇఒ పి.హరీంద్రనాథ్, వసతికల్పన విభాగం ఓఎస్‌డి రామకృష్ణ స్వాగతం పలికారు. ఆలయంలోపలకు చేరుకున్న ప్రధాన కార్యదర్శి దంపతులు తొలుత ధ్వజస్తంభానికి మొక్కారు. అనంతరం ఆనందనిలయంలోనికి చేరుకుని వేంకటేశ్వరస్వామి అభిషేకసేవలో పాల్గొన్నారు. కానుకలు సమర్పించారు.



రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఇన్‌ఛార్జి ఇఒ వీరబ్రహ్మాం, డిప్యూటీ ఇఒ పి.హరీంద్రనాథ్ స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. 2024 సంవత్సరం క్యాలండర్,డైరీలను బహుకరించారు.

## రాష్ట్రానికి సిఎం జగన్ రావాలని ఆకాంక్ష
### - రాష్ట్ర మంత్రి ఉషాశ్రీచరణ్



**తిరుమల,జనవరి 19ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి కరుణాకటాక్షాలతో తెలుగుప్రజలు సంతోషంగా ఉండాలని వేడుకున్నట్లు రాష్ట్రమంత్రి ఉషాశ్రీచరణ్ తెలిపారు. రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వంలో, ముఖ్యమంత్రి జగన్ పాలనలో ప్రతి కుటుంబం సంక్షేమపథకాలతో సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. మళ్ళీ ముఖ్యమంత్రిగా జగన్ రావాలని ప్రజలు కోరుకుంటున్నారన్నారు. శుక్రవారం వేకువజామున శ్రీవారి అభిషేకసేవలో మంత్రి ఉషాశ్రీచరణ్ పాల్గొన్నారు. ఆమెకు టిటిడి అధికారులు స్వాగతం పలికారు. వేంకటేశ్వరస్వామి అభిషేకసేవలో పాల్గొన్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.



## వేమనకు ఘన నివాళి అర్పించిన సిఎం జగన్

**విజయవాడ,జనవరి19,ప్రభాతవార్తప్రతినిది:** పద్యాలతో అక్షర సత్యాలు తెలిపిన వేమన తరతరాలకు ఆదర్శనీయుడని ఏపీ సీఎం వైఎస్ అన్నారు.ఆయన జీవితాన్ని సులువుగా అధ్యయనం చేయడానికి మార్గదర్శనం చేసారు.తాత్వికంగా ఆయన చెప్పి అంశాలు పండిత పామర జన హితమైనవన్నారు.వేమన శతకంలో కనీసం ఒక్క పద్యమైన కంఠస్తం రానివారుండరన్నారు.:యోగి వేమన జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి క్యాంప్ కార్యాలయంలో వేమన చిత్రపటానికి పూలమాల వేసి,పుష్పాంజలిని సీఎం శ్రీ వైఎస్ జగన్. ఘటించారు. వేమనను సాహిత్యం,ఆయన జీవితచరిత్రను అందరికి అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వైఎస్ఆర్‌సీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి వి విజయసాయి రెడ్డి ప్రభుత్వ విప్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.

# కోడికత్తి దాడి కేసును వాడుకున్న 'జగన్'
# అధికారంలోకి వచ్చి దళితులను అణగదొక్కే ప్రయత్నం

## పి.గన్నవరం నియోజకవర్గ టిడిపి కన్వీనర్ హారీష్‌మాధుర్



**గన్నవరం, జనవరి 19:** అధికారం కోసం కోడికత్తి దాడిని వాడుకున్న జగన్మోహన్‌రెడ్డి,అధికారంలోకి వచ్చిన తర్వాత దళితులను అణగద్రొక్కే ప్రయత్నాలు చేస్తున్నారని పి.గన్నవరం నియోజకవర్గ టీడీపీ కన్వీనర్ గంటి హరీష్‌మాధూర్ ఆరోపించారు.డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ కోనసీమ జిల్లా అంబాజీపేట మండలం అంబాజీపేట వెంకట్రాజు ఆయిల్‌మిల్ ఆవరణలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు.కోడికత్తి కేసులో గత ఐదేళ్ళుగా జైలు ఊచలు లెక్కిస్తున్న యువకుడిని బయటకు తీసుకురావాల్సి భాధ్యత మీకు లేదాని ప్రశ్నిస్తున్నామన్నారు.దళితుడి జీవితాన్ని పణంగా పెట్టి జగన్మోహన్‌రెడ్డి తన రాజకీయ ప్రయోజనాన్ని నెరవేర్చుకున్నాడని,కోర్టుకు హాజరుకాకుండా శ్రీనుని శాశ్వతంగా జైల్లోనే మగ్గే కుట్ర చేస్తున్న జగన్‌కు రాబోయే ఎన్నికల్లో దళితులే తగిన గణపాఠం చెబుతారని హెచ్చరించారు.కోడికత్తి దాడి కేసులో భాదితుడిగా ఉన్న జగన్ డిక్టరేషన్ ఇస్తే శ్రీనుకి బెయిల్ వస్తుందని కోర్టు చప్పినా,నిందుతుడి కుటుంబ సభ్యులు వేడుకున్నా జగన్మోహన్‌రెడ్డి పట్టించుకకపోవడం దళితులపై అతనికున్న ఈర్ష్యబావాన్ని తెలియజేస్తుందన్నారు.శ్రీనుకు బెయిల్ ఇప్పించాలని ఆమరణ దీక్షకు దిగిన అతని కుంటుంబానికి తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని హరీష్‌మాధూర్ తెలిపారు.దళితులు సంక్షేమాన్ని,దళితులకు రాజ్యాంగ బద్దంగా దక్కాల్సిన హక్కులను,నిధులను దారి మళ్ళించి దళితులను ఆర్థికంగా అణగద్రొక్కే ప్రయత్నం చేస్తున్నాడన్నారు.స్మృతివనం పేరుతో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ 125 అడుగుల ఎత్తైన కాంస్య విగ్రహాన్నినెలకొల్పి దళితులు దృష్టిని ఏమార్చాలని జగన్ ప్రయత్నిస్తున్నాడన్నారు. రాజ్యాంగబద్దంగా ఎస్సీ,ఎస్టీలకు రావాల్సి సంక్షేమ పథకాలను రద్దుచేసి,ఎస్సీ,ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులు,కార్పోరేషన్ నిధులను దోచుకుని దళితులకు జగన్మోన్‌రెడ్డి తీవ్ర అన్యాయం చేస్తున్నాడని ఆరోపించారు.దళిత బిడ్డను చంపి,డోర్ డెలివరీ చేసిన ఎమ్మెల్సీ అనంతబాబును ప్రక్కన త్రిప్పుకుంటున్న సీఎం జగన్మోహన్‌రెడి వైఖరికి దళితుల మనసు క్షభకు గురౌవుతుందన్నారు.జిల్లాల పునర్విభజనలో బాగంగా దళితులు కోరినట్లుగా ముందుగానే అంబేద్కర్ జిల్లాగా ప్రకటిస్తే ప్రశాంతంగా ఉండే కోనసీమ అల్లర్లు జరిగేవికావన్నారు.అంబేద్కర్ విదేశీ విద్యకు డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ పేరును తొలగించి జగన్ విదేశీ విద్య అని పేరు చార్చినప్పుడే అంబేడ్కర్ పైనా,దళితులపైనా జగన్‌కు ఎంతప్రేమ ఉందో తెలిసిపోయిందన్నారు.దళిత మహిళలు, యువతులపై అత్యాచారాలు, హత్యలకు పాల్పడిన వ్యక్తులను కాపాడి,దళితులను అన్యాయం చేస్తున్న జగన్మోహన్‌రెడ్డికి రాబోయే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పేందుకు దళితులు ఎదురు చూస్తున్నారని హారీషమాధూర్ అన్నారు.




గ్రంథావిష్కరణ దృశ్యం

## వేమన రాసిన ఒక్కో పద్యం ఒక్కో మహాత్తర గ్రంథం
### రాష్ట్ర అధికార భాషా సంఘ ఛైర్మన్ విజయబాబు

**విజయవాడ(గవర్నర్‌పేట),జనవరి 19,ప్రభాతవార్త** వేమన వ్రాసిన ఒక్కో పద్యం ఒక్కో మహత్తర గ్రంథం అవుతుందని రాష్ట్ర అధికార భాషా సంఘ ఛైర్మన్ పి.విజయబాబు పేర్కొన్నారు. బందరు రోడ్ లోని ఠాగూర్ స్మారక గ్రంథాలయంలో శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు రచించినో నిగూఢ త్వార్థ బోధిని గ్రంధాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వేమన యోగీశ్వరుల వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ విశ్వదాభిరామ,వినురవేమ అను మాట వినని తెలుగు వారు ఉండరని,అచ్చమైన తెలుగులో లోతైన ఆధ్యాత్మిక భావాన్ని ఇమిడ్చి కేవలం మూడే పంక్తుల్లో గొప్ప భావాన్ని నింపి వేల పద్యాలు వ్రాసి ఆత్మజ్ఞానాన్ని అందరికీ అందించిన ఘనత వేమనకే దక్కిందన్నారు. గౌరవ అతిథిగా విచ్చేసిన శారదా శృంగేరి మాట్లాడుతూ వేమన పద్యాల్లోని లోతుపాతులు అంత త్వరగా అర్థం కావని అటువంటి కఠినమైన ఎన్నో పద్యాలకు ఆచార్య ప్రభోధానంద యోగీశ్వరులు సులభంగా విప్పి చెప్పి అందరికీ ఆధ్మాత్మిక భావాన్ని అచ్చ తెలుగులో ఈ గ్రంథంలో అందించారన్నారు. సాహితేవేత్త గుమ్మా సాంబశివరావు మాట్లాడుతూ వేమన పద్యాలు ఒక్కొక్కరికి ఒక్కోలా అర్థం అవుతాయని ఎవరి బుద్దిని బట్టి వారికి ఆ పద్యాలు కన్పిస్తాయన్నారు. అటువంటి పద్యాల కూర్పు ఒక్క వేమనకే సాధ్యం అయ్యిందన్నారు.జివి పూర్ణచంద్ మాట్లాడుతూ ఉత్తరాయణం,దక్షిణాయణం ఉన్నట్లు వేమన జీవితంలో కూడ రెండు పార్శ్వాలున్నాయని, ఆయన జీవితమే మనకి పెద్ద ఆదర్శమన్నారు. ఆయన భోగి నుండి యోగిలా కాకుండా ఏకంగా యోగీశ్వరులుగా మార్పు చెందారన్నారు. తొలుత గురుపూజతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో గౌరవ అతిథులుగా ఉమ్మడి కృష్ణాజిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్‌పర్సన్ టి. జమలపూర్ణమ్మ,ప్రబోధ సేవా సమితి,త్రైత సిధ్ధాంత విజయవాడ కమిటీ సభ్యులు,విద్యార్థులు,పాఠకులు,గ్రంథాలయ అధికారిణి,సిబ్బంది పాల్గొన్నారు.

## కోడి కత్తి కేసులో లాయర్ సలీం మిస్సింగ్

**విజయవాడ,జనవరి19ప్రభాతవార్తప్రతినిధి:**సీఎం జగన్ కోడి కత్తి కేసులో లాయర్ సలీం మిస్సింగ్, తాడేపల్లి చేరుకున్న ఆయన భార్య కుమారుడు, కోడి కత్తి శ్రీను కేసులో లాయర్ సలీం నిన్న రాత్రి నుంచి అదృశ్యమయ్యాడంటూ ఆయన భార్య కుమారుడు ఆందోళన తాడేపల్లిలో ఉన్న లాయర్ సలీం మిత్రుడు హైకోర్టు లాయర్ శ్రీనివాస్‌ను కలిశారు. నిన్నటి నుంచి నా భర్త కనిపించడం లేదంటూ ఫోన్ కూడా స్విచ్ ఆఫ్ అయిందని లాయర్ సలింకు తెలిపారు. కోడికత్తి శీను కేసు స్వీకరించిన దగ్గర నుంచి పోలీసులతో బెదిరింపులు వస్తున్నాయని. ఈ నేపథ్యంలో పోలీసులే తన భర్తను ఏమైనా చేశారా అంటూ ఆందోళన వ్యక్తం చేశారు.

## సిఎం జగన్ నిజాయితీపరుడు, నేను ఆయన అభిమానిని - డాక్టర్ యార్లగడ్డ లక్ష్మీప్రసాద్
### - జూనియర్ ఎన్టీఆర్ ఆకాశమంత ఎత్తుఎదిగాడు



**విజయవాడ, జనవరి19, ప్రభాత వార్తప్రతినిధి:** ఏపీ అధికారభాషా సంఘం మాజీ అధ్యక్షుడు డాక్టర్ యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ ముఖ్య మంత్రి వైఎస్ జగన్ పైన, జూనియర్ ఎన్టీఆర్‌పై సంచలన వ్యాఖ్యలు చేసారు. విజయవాడలో 206 అడుగులు(పీఠంతో కలిపి) అంబేద్కర్ సామాజిక శిల్పం ఆవిష్కరణ సందర్భంగా ఆయన శుక్రవారం మీడియాకు అందించిన సమాచారంలో సీఎం జగన్ తనకు అత్యంత ఇష్టమైన వ్యక్తి అన్నారు.వ్యక్తిగతంగా ఆయనను ఎంతో ప్రేమిస్తానన్నారు.ఈ విషయంలో రెండవ మాట ఉండదన్నారు. అంబేద్కర్ దేశానికి ఒక ఐకాన్ అన్న విషయం గుర్తు చేసారు.అటువంటి మహానీయుని విగ్రహాన్ని విజయవాడ నడిబోడ్డున నెలకొల్పడంతో జగన్ తానెంత సాహసవంతుడో,పేదల ప్రేమికుడో అర్ధమవుతుందన్నారు.జగన్ మంచి రాజకీయ, సామాజిక నాయకుడు ఆయనపై పిచ్చి కేసులు పెట్టారు,రూ.లక్షల కోట్లు అవినీతిని చేసాడంటూ తప్పుడు ప్రచారం చేసారన్నారు. ఆయన వాటికి భయపడలేదు. ఇప్పుడు నిజంగా నేరాలు చేసిన వారు తమను సత్యశీలులుగా చెప్పుకుంటు న్నారన్నారు. జగన్ ప్రజలకు మంచి చేసాడన్నారు. అందుకే ధైర్యంగా నేను మంచి చేస్తేనే ఓటు వేయండని అని ధైర్యంగా ప్రజల్లో వస్తున్న రియల్ హీరో అన్నారు.ఆయనపై ఎన్ని కువిమర్శలు చేసినా, జనం నమ్మరన్నారు. ఆకాశం మీద ఉమ్మివేస్తే అది తిరిగి మనమీదే పడుతుందన్నారు. జూనియర్ ఎన్టీఆర్ అభిమానులు కట్టిన ఫ్లాట్‌లను తొలిగింపచేయడం కుసంస్కారన్నారు. జూనియర్ ఎన్టీఆర్ ఆకాశమంత ఎత్తుకు ఆయన ఎదిగారన్నారు.

## ఎపిఎస్‌పీఎఫ్ ఆడుదాం ఆంధ్ర పోటీలను ప్రారంభించిన డిజి త్రివిక్రమవర్మ



**సచివాలయం, జనవరి19, ప్రభాతవార్త:** ఆచార్యా నాగార్జున యూనివర్సిటీలో శుక్రవారం జరగుతున్న ఏపీఎస్‌పీఎఫ్ ఆడుదాం అంధ్ర పోటీలను ఏపీఎస్‌పీఎఫ్ డీజీ త్రివిక్రమవర్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా త్రివిక్రమవర్మ మాట్లాడుతూ.. క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీరక ధృడత్వానికి దోహదపడతాయని తెలిపారు. అనంతరం గెలుపొందిన వారికి బహమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్ కే.కృష్ణమూర్తి పాల్గొన్నారు.

## 22న డిఆర్‌ఎంగా బాధ్యతలు చేపట్టనున్న వినీత్ సింగ్



**గుంతకల్లు రైల్వే, జనవరి 19 ప్రభాతవార్త** భారతీయ రైల్వేలో వివిధ ప్రాంతాలలో, హోదాల్లో పనిచేసి, తన రైల్వే సర్వీసును ఎక్కడను ంచి ప్రారంభించారో, ఆ రైల్వే డివిజన్‌లోనే అత్యున్నతమైన ప్రధాన పరిపాలన అధికారిగా నియమితులై దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజనల్ రైల్వే మేనేజర్‌గా వినీత్ సింగ్ సోమవారం బాధ్యతలు చేపట్టనున్నారు. ఇందుకు సంబంధించి అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లను చేస్తోంది. తూర్పు తీర రైల్వే జోన్‌లోని సాంభల్పూర్ డిఆర్‌ఎంగా 2022 అక్టోబర్ 11 నుంచి ఆయన కొనసాగుతున్నారు. ఉత్తరప్రదేశ్‌లోని లక్నోకు చెందిన వినీత్ సింగ్, యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ జాతీయ స్థాయిలో నిర్వహించే పరీక్ష ద్వారా 1990 బ్యాచ్‌లో రైల్వే సర్వీస్‌కు ఎంపికైన ఆయన కూడా మెకానికల్ క్యాడ్‌ర్ అధికారే కావడం విశేషం. బీహార్‌లోని ఇండియన్ రైల్వే ఇన్స్‌ట్యూట్స్ ఆఫ్ మెకానికల్ క్యాడర్ అధికారే కావడం విశేషం. బీహార్‌లోని ఇండియన్ రైల్వే ఇన్స్‌ట్యూట్స్ ఆఫ్ మెకానికల్, ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ ( ఇర్మీ)లో శిక్షణ పొందిన అనంతరం ఆయన రాష్ట్రంలోని దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ గుత్తి డిజిటల్ షెడ్‌లో ఎఎంఈ, డిఎంఈ హోదాల్లో 1995 అక్టోబర్ 12 నుంచి 1996 డిసెంబర్ 09 వరకు పనిచేసి రైల్వేలో తన కెరీర్‌ను ప్రారంభించారు. అనంతరం గుంతకల్లు డీజిల్ షెడ్‌కు బదిలీ అయినప్పటి సీనియర్ డిఎంఈ ఎవి కుమార్ హయాంలో సీనియర్ స్కేల్ హోదాలో డీజిల్, ట్రాక్షన్ శిక్షణ కేంద్రం (డిటిటిసి) ప్రిన్సిపాల్‌గా 1996 డిసెంబర్ 09 నుంచి 1999 జనవరి 18 వరకు పనిచేశారు.

# శివరాత్రి లోగా ఆలయాలు, మండపాలు పూర్తి చేయాలి

## ధర్మకర్తల మండలి ఛైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు



**శ్రీకాళహస్తి,జనవరి 19 ప్రభాతవార్త:**మార్చిలో జరిగే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల లోపల నిర్మాణంలో ఉన్న మండపాలు, ఆలయాల పనులను పూర్తి చేయాలని ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు శుక్రవారం ఇంజనీరింగ్ అధికారులకు దిశ దెశ నిర్దేశం చేసారు.శ్రీకాళహస్తీశ్వరాలయం ప్రతి ఏడాది మహాశివరాత్రి, సంక్రాంతి సందర్భంగా గిరిప్రదక్షిణం చేయటం ఆనవాయితి.ఈ దారి 21కిలో మీటర్లు సుమారు 15 గ్రామాలు వస్తాయి.ఈ గిరి ప్రదక్షిణం ప్రాధాన్యతకు సంబంధించి ప్రవచన కర్త చాగంటి కోటేశ్వరరావు వివరించిన తరువాత ఈ మార్గాన్ని అభివృద్ధికి స్థానిక పాలకులు దృష్టి సారించారు.తమిళనాడులోని తిరువన్నాళమలైలో ఈ గిరి ప్రదక్షిణను అభివృద్ధి చేయాలని నిర్ణయించారు.ఈ నేపద్యంలో మొదటి దశలో రూ.18కోట్లు వెచ్చించి చక్కటి సిమెంటు రోడ్డు, వృద్దులు వ్యైటానికి ఉచిత బస్సును ఏర్పాటు చేసారు.అయితే ప్రతి పౌర్ణమికి ఇక్కడ రాత్రి గిరిప్రదక్షిణను కొందరు నిర్వహిస్తున్నారు. ఈ నేపధ్యంలో గిరి ప్రదక్షిణ మార్గంలో ఉన్న విడిది మండపాలు,ఆలయాలను అభివృద్ది చేయాలని నిర్ణయించారు.ఈ మేరకు ఇంజనీరింగ్ అధికారులను పరుగులు తీయించారు. ధర్మకర్తల మండలి బాధ్యలు చేపట్టిన రెండేళ్ళలో గతంలో ఏ ధర్మకర్తల మండలి చేపట్టని రీతిలో పురాతన మండపాలను జీర్ణోద్ధారణ గావించుటకు పరుగులు తీసారు. ఇప్పటికే 10 ఆలయాలను జీర్ణోద్ధారణ గావించి కుంభాభిషేకాలను నిర్వహించారు. **గిరి ప్రదక్షిణలో మండపాలు,ఆలయాలు:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా కైలాసగిరుల్లో సుమారు ప్రస్తుతం రెవెన్యూ రికార్డుల మేరకు సుమారు.5400 ఎకరాల దేవస్థానం భూములుండాలి. ఇందులో గిరిప్రదక్షిణ జరుగుతుంది. రోడ్డు నిర్మాణాన్ని పూర్తి చేసిన అధికారులు, పాలకులు ప్రస్తుతం విడిది మండపాల నిర్మాణాన్ని చేపట్టారు. శుక్రవారం ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు అధికారులతో కలసి నిర్మాణాలు జరుగుతున్న పనులను పరిశీలించారు.ఈ నేపథ్యంలో శివనాథపురం, రామాపురం, వేడాం, తుఫాన్ సెంటర్ పవనివారి కండ్రిగ గ్రామాల వద్ద ఒక్కొక్కటి రూ.12లక్షలతో విడిది మండపాల నిర్మాణం యుద్ధ ప్రాతిపదికపై జరుగుతుంది. ఈ నిర్మాణాలను పరిశీలించారు.అలాగే రూ.40లక్షలతో చేపట్టిన ఏడు గంగమ్మల ఆలయ పునర్నిర్మాణం, దుర్గామల్లేశ్వరాలయం, మార్కండేయ తీర్థంలు ఒక్కొక్కటి రూ.10లక్షలతో పునర్నిర్మాణం చేపడుతున్నారు.ఈ పనులను శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేసారు.అలాగే రూ,7కోట్లతో చేపట్టిన ప్రసన్న వరదరాజస్వామి ఆలయం నిర్మాణాన్ని వేగవంతం చేయాలన్నారు.


యోగి వేమన విగ్రహానికి పూలమాలలు వేస్తున్న దృశ్యం

# అనంతలో ఘనంగా విశ్వకవి యోగి వేమన కాంస్య విగ్రహ ప్రతిష్ఠ

- ఇతర కులస్తుల తరహాలోనే రెడ్డి సంక్షేమం కోసం నేతలు స్పందించాలి
- అనంతపురంలో కళ్యాణ మండపాన్ని కట్టుకోలేని పరిస్థితి
- సభలో వక్తలు

**అనంతపురం, జనవరి 19 ప్రభాతవార్త బ్యూరో** విశ్వకవి, సంఘసంస్కర్త యోగి వేమన కాంస్య విగ్రహం పున:ప్రతిష్ట కార్యక్రమం అనంతపురం నగరంలోని ఆర్ట్స్ కాలేజీ ఎదుట కూడలిలో శుక్రవారం అంగరంగ వైభవంగా జరిగింది. యోగి వేమన రెడ్డి సేవా సంఘం అధ్యక్షులు జడ్పి నారాయణరెడ్డి ఇతర కమిటీ సభ్యులు నేతృత్వంలో యోగి వేమన జయంతిని పురస్కరించుకుని సభ కూడా నిర్వహించి యోగి వేమన సమాజానికి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో నగర డిప్యూటీ మేయర్ కొగటం విజయభాస్కర్‌రెడ్డి, అనంతపురం శాసనసభ్యులు వెంకటరామిరెడ్డి సోదరులు అనంత చంద్రారెడ్డి, వైఎస్ఆర్‌సిపి నాయకులు బి.ఎర్రి స్వామిరెడ్డి, ఆకుతోటపల్లి నారాయణరెడ్డి, వేమన రెడ్డి సేవా సంఘం అధ్యక్షులు జడ్పి నారాయణ రెడ్డి, ప్రధాన కార్యదర్శి లాయర్ కొత్త విశ్వనాథరెడ్డి, కోశాధికారి బిజిఆర్ కాంప్లెక్స్ వడ్డుపల్లి గోపాల్‌రెడ్డి, సభ్యులు రిటైర్డ్ హెచ్‌ఎం సూర్యనారాయణరెడ్డి, రిటైర్డ్ హెచ్‌ఎం నరసింహారెడ్డి, ఎల్ఐసి వెంకటేశ్వర్‌రెడ్డి, రూట్స్ స్కూల్ గోపాల్‌రెడ్డి, మిక్సర్ రామకృష్ణారెడ్డి, కవి సాహిత్య వేదిక అశ్వర్థరెడ్డి, ఆంధ్రప్రదేశ్ రెడ్డి సంఘం జిల్లా నాయకులు బయపరెడ్డి, బిఎస్ఎన్ఎల్ రాజశేఖర్‌రెడ్డి, అనంతపురం రెడ్డి జనసంఘ జిల్లా అధ్యక్షులు కసిరెడ్డి శ్రీనివాసరెడ్డి, రుద్రం సురేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సభలో వక్తలు మాట్లాడుతూ.. సమాజంలో చెడును పారద్రోలుటకు విశ్వ కవి యోగి వేమన ఎంతో శ్రమించారని, సమాజంలో విలువల కోసం పద్యాల ద్వారా ఏమి చాటిచెప్పారో వాటిని సామాన్య ప్రజలకు చేరువయ్యేందుకు కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని నొక్కి చెప్పారు. వేమన రచనలను జనంలోకి తీసుకెళ్లేందుకు ఇంకా ఎక్కువ ప్రయత్నం చేయాల్సిన అవసరం ఉందన్నారు. అనంతపురం రెడ్డి సంక్షేమ సంఘం తరపున ప్రతి వాదనలో ఉన్న రెడ్డి కళ్యాణ మండపాన్ని నిర్మించేందుకు నిర్వహకులు సన్నాహాలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఇతర కులాల్లో ఉన్న రాజకీయ నాయకులు ఎందరో వారి కుల సంఘాల సభలు సమావేశాల్లో ఎక్కడ చూసినా పాల్గొటారని రెడ్డి సంక్షేమ సంఘం సమావేశాల్లో రెడ్డి సామాజిక వర్గ నాయకులు పాల్గొనడం లేదని, పాల్గొనేందుకు ఎబ్బెట్టుగా ఫీలవుతున్నారని వక్తలు ఆందోళన వ్యక్తం చేశారు. ఇతర కులాల వారు ఆయా కుల సంఘ సమావేశాల్లో పాల్గొంటున్న విధంగానే రెడ్డి సామాజిక వర్గానికి చెందిన నేతలందరూ, వ్యాపారవేత్తలు పారిశ్రామిక వేత్తలు, డాక్టర్లు ఇతరులందరూ పాల్గొనాలని, రెడ్ల ఐక్యతకు తోడ్పడాలని పిలుపునిచ్చారు.

అనంతపురం నగరంలోని శివారులోరెడ్డి కళ్యాణ మండపం నిర్మాణం ప్రతిపాదనలో ఉందని, ఈ విషయంలో నిర్వహకులు ముందుకు వస్తే అందరూ చేయూత నివ్వాల్సిన అవసరం ఉందని వారు నీకు చెప్పారు. విశ్వకవి యోగివేమన జయంతిని పురస్కరించుకొని ఆశ్రయ అనాధాశ్రమం నిర్వహకులు కృష్ణారెడ్డిని, కవి నబి రసూల్ తదితరులను యోగి వేమన రెడ్డి సంఘం అధ్యక్షులు జిల్లా పరిషత్ నారాయణరెడ్డి, ప్రధాన కార్యదర్శి విశ్వనాథ్‌రెడ్డి తదితరులు ఘనంగా సన్మానించారు.



# రెండవ రోజు కొనసాగిన దుర్గమ్మ హుండీల లెక్కింపు

**ఇంద్రకీలాద్రి, జనవరి 19, ప్రభాతవార్త :** ఇంద్రకీలాద్రిపై వెలసిన దుర్గమ్మకు భక్తులు 11రోజులలో సమర్పించిన కానుకల హుండీలను రెండవ రోజు లెక్కించగా నగదుగా రూ.1,38,15,854/-లు, 75 గ్రాముల బంగారం, 8,425 గ్రాముల వెండి రాగా, మొదటి రోజు నగదుగా రు.2కోట్ల 70లక్షల 48వేల, 680లు, బంగారం 280 గ్రాములు, వెండి 18 కెజీలు, మొత్తం 2రోజులకు గాను నగదుగా రూ.4,08,64,534/-లు, బంగారం 358 గ్రాములు, వెండి 26కేజీల 425 గ్రాములు మరియు విదేశీ కరెన్సీ కానుకల్లో 248 యుఎస్ఎ డ్లార్లు, 16 ఓమన్ రియాన్‌లు, 109 కతారు రియాల్స్, 75 ఆస్ట్రేలియా డాలర్లు, 2 సింగపూర్ డాలర్లు, 40 యుఏఈ దిర్హమ్స్, 11.25 కువైట్ దినార్లు, 140 థాయిలాండ్ బట్స్ భక్తులు హుండీలలో సమర్పించుకున్నట్లు ఈవో కెఎస్ రామారావు వెల్లడించారు. ఈ లెక్కింపుల్లో ఈవో'తో పాటు చైర్మన్ కర్నాటి రాంబాబు, పాలకమండలి సభ్యులు, ఏఈవో'లు, దేవదాయ శాఖ అధికారులు, ఆలయ సిబ్బంది, ఎస్‌పిఎఫ్ మరియు వన్‌టౌన్ పోలీస్ సిబ్బంది, భవానీ సేవాదారులు పాల్గొన్నారు.

**- నిత్య అన్నదాన విరాళం:** ఇంద్రకీలాద్రి శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో నిత్యము నిర్వహించే అన్నదాన పథకమునకు విజయ వాడకు చెందిన సీతా రాజ్యలక్ష్మి రూ.1,00,116/-లు విరాళముగా అందచేశారు. దాతకు శ్రీ స్వామి అమ్మవార్ల దర్శనంతో పాటు ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలను అందించి వేదాశీర్వచనాలు అందజేశారు. అలాగే నిత్య ఆర్జిత సేవల్లో యధావిధిగా నిర్వర్తించారు. భక్తులు అధిక సంఖ్యలో శ్రీ స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు.

# సస్పెండయిన అన్నమయ్య జిల్లా కలెక్టర్ గిరిషా విజయవాడ దాటేందుకు అనుమతి లేదు..

**విజయవాడ,జనవరి19,ప్రభాతవార్తప్రతినిధి:** ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు అన్నమయ్య జిల్లా కలెక్టర్ గిరిషాను సస్పెండ్ చేస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కెఎస్ జవహరరెడ్డి ఉత్తర్వులు జారీ చేసారు.సస్పెన్షన్ కాలంలో హెడ్ క్వార్టర్ విజయవాడు వదిలి వెళ్ళొద్దని సీఎస్ ఆదేశించారు. ఎపిక్ కార్డుల డౌన్‌లోడ్ వ్యవహారంలో తిరుపతి లోక్‌సభ ఉప ఎన్నికల్లో అప్పటి ఆర్వోగా గిరీషా వ్యవహరించారు. రిటర్నింగ అధికారిగా ఆయన లాగిన్ దుర్వినియోగ పరిచారని అభియోగం నమోదైంది. మరో ఐఏఎస్ అధికారి మీద కుడా ఈసీ చర్యలు తీసుకునే అవకాశం ఉన్నట్లు సమాచారం!

# ప్రకృతి వ్యవసాయాన్ని పరిశీలించిన బంగ్లాదేశ్ బృందం



**గన్నవరం(కృష్ణా), జనవరి 19, ప్రభాతవార్త :** రాష్ట్రంలో అమలు అవుతున్న ప్రకృతివ్యవసాయాన్ని 15మందితోకూడిన బంగ్లాదేశ్ ప్రతినిధి బృందం పరిశీలించింది. నాలుగురోజుల పర్యటనలో భాగంగా ఈబృందం కృష్ణా, ఎన్‌టిఆర్, ఏలూరు జిల్లాలో పర్యటించనున్నారు. తొలిరోజు శుక్రవారం ఉదయం కృష్ణాజిల్లాలోని గన్నవరంలో ఓప్రయివేటు హోటల్‌లో జరిగిన కార్యక్రమంలో రైతుసాధికారసంస్థ ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ విజయ్‌కుమార్ రాష్ట్రంలో అమలు అవుతున్న ప్రకృతి వ్యసాయ కార్యక్రమాలను పవర్‌పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు. ప్రకృతివ్యవసాయం ద్వారా పండించిన పంటలు మిచా ంగ్ తుఫాన్‌ను సైతం తట్టుకుని అధిక దిగుబడులు సాధించాయని ఆయన ప్రతినిధి బృందానికి తెలిపారు. అనంతరం క్షేత్రస్థాయి పరిశీలన నిమిత్తం బాపులపాడులో జీవ ఎరువుల తయారీ పై అవగాహన కల్పించేందుకు రైతుసాధికారసంస్థ అధికారులు ఏర్పాటు చేసిన లైవ్ డిమాన్‌స్ట్రేషన్‌లో జీవామృతం, బీజామృతం తయారీని పరిశీలించారు. ప్రకృతి వ్యవసాయ సార్వత్రిక సూత్రాలను పొందుపరుస్తూ ఏర్పాటు చేసిన ప్రకృతి వ్యవసాయ చక్రంను ఆసక్తిగా తిలకించారు. రైతు రవికుమార్ కు చెందిన వెజిటబుల్ మెడల్‌ను, రామ్మోహనరావు పప్పుధాన్యాలు అంతరపంటలసాగును ఏటియం మోడల్‌ను తిలకించారు. కానుమోలు గ్రామంలో ప్రకృతివ్యవసాయం అనుసరిస్తున్న కాంపక్ట్‌బ్లాక్‌లో నిర్వహిస్తున్న ఫార్మర్ ఫీల్డ్‌స్కూల్‌లో పాల్గొని ప్రకృతివ్యవసాయ విధానాలను పరిశీలించారు. కాకులపాడు గ్రామంలో కాంపాక్ట్ బ్లాక్ ఏగ్రేడ్ మోడల్‌ను పరిశీలలించి ప్రకృతివ్యవసాయం చేస్తున్న మహిళా రైతుల అనుభవాలను, సాగుపద్ధతులను అడిగి తెలుసుకున్నారు. బంగ్లాదేశ్ బృందంలో మహమద్ రఫికుల్ ఇస్లాం, తాఫిక్ హస్సన్‌చౌదరి, ఆఫ్రిన్ తదితరులున్నారు. రైతుసాధికారసంస్థ అధికారులు, మహిళా రైతులు పాల్గొన్నారు.

# విశాఖలో రామానాయుడు స్టూడియో భూముల అమ్మకాలపై సుప్రీంకోర్టు స్టే

**విజయవాడ,జనవరి19,ప్రభాతవార్తప్రతినిధి:** విశాఖలో రామానాయుడు స్టూడియో భూములను లేఅవుట్ చేసి అమ్మకాలు చేపట్టడంపై భారత అత్యున్నత న్యాయస్థానం(సుప్రీం కోర్టు)స్టే విధించింది.ఈ వ్యవహారంపై ఏపీ ప్రభుత్వం,ప్రతివాదులకు హైకోర్టు నోటీసులు జారీ చేసింది.2003 సెప్టెంబర్13న ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొన్న అంశాలకు తప్ప మరే కార్య కలాపాలకు ఆ భూములు ఉపయోగించకూడదని ఆదేశించింది.2003 అప్పటి ప్రభుత్వం 35 ఎకరాల భూమిని కేటాయించింది.అయితే ఈ భూమి వినియోగంలోకి రాని నేపథ్యంలో లేఅవుట్లు విక్రయించాలని ప్రభుత్వ భావించింది.అందుకు అనుగుణంగా ఉత్తర్వులు జారీ చేసింది.ఈ అంశంపై స్టే విధించాలని,ప్రభుత్వ నిబంధనలు కోస్టల్ నిబంధనలకు విరుద్ధంగా ఉన్నాయంటూ విశాఖ ఎంఎంల్ వెలగపూడి రామకృష్ణబాబు హైకోర్టును ఆశ్రయించారు.ఆయన పిటిషన్ హైకోర్టు కొట్టివేసింది. సుప్రీం కోర్టులో సవాల్ చేసారు.దీనిపై జస్టిస్ అభయ్ ఎస్ ఓఖా,జస్టిస్ ఉజ్జల్ భూయాన్‌ల ధర్మాసనం విచారణ చేపట్టింది.అమ్మకాలపై స్టే విధించింది.

# 1.75కోట్ల నగదు సీజ్.. ఉదయగిరి వాసి అరెస్టు

**ఉదయగిరి(నెల్లూరు),జనవరి19, పభాతవార్త** శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా ఉదయగిరి మండలం చౌటపల్లి గ్రామానికి చెందిన పంద్యాల కృష్ణారెడ్డి తన కారులో తీసుకుని వెళ్తున్న 1కోటి 75లక్షల నగదును ఎలాంటి ఆధారాలు చూపకపోవడంతో డబ్బును సీజ్ చేసినట్లు పోలీసులు తెలిపారు.ఉదయగిరి ఎస్ఐ కర్నాటి ఇంద్రసేనారెడ్డి ఇచ్చిన సమాచారం మేరకు చౌటపల్లి గ్రామానికి చెందిన పంద్యాల కృష్ణారెడ్డి గత 20సంవత్సరాల క్రితం కర్నాటకలోని బల్లారిలో కాంట్రాక్ట్ పనులు చేసుకుంటూ అప్పుడప్పుడూ తన స్వగ్రామమైన ఉదయగిరి మండలం చౌటపల్లికి వస్తూ ఉండేవాడని తెలిపారు.ఈ క్రమంలోనే నగదును తరలిస్తుండగా అనంతపురం జిల్లా విడపనకల్లు సమీపంలో పోలీసులు తనిఖీ చేశారని,ఆ తనిఖీల్లో నగదుకు సంబంధించిన ఎలాంటి ఆధారాలు లేవని,ఈ విషయంపై విచారించిన పోలీసులకు ఇంటిస్థాలం కొనుగోలుకు నగదును తీసుకుని వెళ్తున్నట్లు కృష్ణారెడ్డి తెలిపారని అన్నారు.పొంతనలేని సమాధానాలతో అతనిని అదుపులోకి తీసుకుని నగదును ఇన్‌కమ్‌ట్యాక్స్ అధికారులకు సరండర్ చేసినట్లు అనంతపురం జిల్లా పోలీసులు,ఉదయగిరి పోలీసులకు సమాచారం అందించారని తెలిపారు.

# ఆకాశవాణి రాజమహేంద్రవరం ఎఫ్‌ఎం రిలే కేంద్రం ప్రారంభం



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో , జనవరి 19, ప్రభాతవార్త:** ప్రధాని నరేంద్ర మోదీ దృశ్య మాధ్యమం ద్వారా ఆకాశవాణి రాజమహేంద్రవరంను చెన్నైలో ప్రారంభించారని రాజమహేంద్రవరం ఎఫ్‌ఎం రిలే కేంద్ర ఇంచార్జి జి.వేణు తెలిపారు. దీనితోపాటు మరో 11 ఆకాశవాణి ఎఫ్‌ఎం ట్రాన్స్ మీటర్లూ, నాలుగు దూరదర్శన్ కేంద్రాలు ప్రధాని మంత్రి ప్రారంభించారన్నారు. ఇంకా దేశ వ్యాప్తంగా మరో 26 ఎఫ్‌ఎం కేంద్రాలకు ప్రధాని మంత్రి నరేంద్ర మోడీ శంకుస్థాపన చేశారని తెలిపారు. లాలాచెరువు వద్ద జాతీయ రహదారికి ఆనుకుని ఉన్న రాజమహేంద్రవరం ఎఫ్‌ఎం రిలే కేంద్రంలో డిప్యూటీ డైరెక్టర్ జనరల్ సుబ్బారావు ప్రత్యక్షం రిలే కేంద్ర ట్రాన్స్ మీటర్‌ను లాంఛనంగా ప్రారంభించారు. 102.9 మెగా హెర్ట్జ్ రాజమహేంద్రవరం ఎఫ్‌ఎం కేంద్రం ద్వారా ఆకాశవాణి విశాఖపట్నం కేంద్ర అన్ని కార్యక్రమాలు స్థానిక ప్రజలు అందుబాటులోకి వస్తాయన్నారు. ఈ ట్రాన్స్ మీటర్ ఏర్పాటు వలన ఆకాశవాణి కార్యక్రమాలు ఇటు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోనూ, అటు ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలోనూ స్పష్టంగా వినపడతాయని ఆకాశవాణి విశాఖపట్నం కేంద్ర డిప్యూటీ డైరెక్టర్ జనరల్ సి.సుబ్బారావు అన్నారు. సాంకేతికంగా కూడా కార్యక్రమాల్లో నాణ్యత పెరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆకాశవాణి విశాఖ పట్నం కేంద్ర కార్యక్రమాల అధిపతి సూర్యప్రకాశరావు మాట్లాడుతూ రాజమహేంద్రవరం ఎఫ్‌ఎంలోనూ, కాకినాడ ఎఫ్‌ఎంలోనూ ఆకాశవాణి విశాఖపట్నం కేంద్ర కార్యక్రమాలు శ్రోతలు వినవచ్చని చెప్పారు. ఈ ఎఫ్‌ఎం ప్రారంభోత్సవం కార్యక్రమంలో ఆకాశవాణి విశాఖపట్నం కేంద్ర డైరెక్టర్ ఇంజనీరింగ్ వి.ఎం రత్నప్రసాద్, విజయవాడ దూరదరన్షన్ కేంద్రం డిప్యూటీ డైరెక్టర్ జనరల్ ఇంజనీరింగ్ ఈ.రవికుమార్, రాజమహేంద్రవరం ఎఫ్‌ఎం రిలే కేంద్ర ఇం చార్జి జి.వేణు ఆకాశవాణి, దూరదర్శన్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# లంచం తీసుకుంటూ ఎసిబికి చిక్కిన విఆర్‌ఓ హాజరత్తయ్య



**అనుమసముద్రంపేట(నెల్లూరు), జనవరి19 ,ప్రభాత వార్త :** శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాలోని అనుమసముద్రంపేట మండల తహసిల్దార్ కార్యాలయంలో శుక్రవారం ఎసిబి అధికారులు దాడులు నిర్వహించారు. ఈదాడుల్లో మండలంలోని పెద్దబ్బీపురం విఆర్‌ఒగా విధులు నిర్వహిస్తున్న ఎం.హాజరత్తయ్య 20వేల రూపాయలను లంచం తీసుకుంటుండగా ఎసిబి అధికారులు పట్టుకున్నారు. వివరాల్లోకి వెళితే పెద్దబ్బీపురం గ్రామానికి చెందిన మలిశెట్టి చంద్రభూషణరావ్ తల్లిదండ్రుల ద్వారా తనకు సంక్రమించిన రెండు ఎకరాల పొలాన్ని తన అన్నపేరుమీద నుండి తన పేరుకు మార్చడానికి సంవత్సరాల తరబడి కార్యాలయం చుట్టూ తిరుగుతున్నా విఆర్‌ఒ పట్టించుకొనక పోగా మార్పుకు 40వేలు లంచం అడగ్గా అంత స్తోమత లేని రైతు ఎసిబిని ఆశ్రయించాడు. అందులో మొదటగా 20వేల రూపాయలు ఇస్తుండగా ఎసిబి అధికారులు పట్టేకొని అదుపులోకి తీసుకొని విచారణ విచారణ చేపట్టారు. ఎసిబి డియస్పీ జిఆర్‌ఆర్ మోహన్, సిఐలు విజయ్‌కుమార్, వీరాంజనేయరెడ్డి , జిఎల్ శ్రీనివాస్, కిరణ్‌కుమార్ , సిబ్బంది పాల్గొన్నారు.

# జగన్ ఆర్థిక నేరారోపణ కేసు విచారణలో ఎందుకింత జాప్యం?

## సిబిఐని ప్రశ్నించిన సుప్రీంకోర్టు

**విజయవాడ,జనవరి19,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ జగన్‌పై ఆర్థిక నేరాల ఆరోపణలపై నమోదైన కేసుల విచారణ ఎందుకు ఆలస్యమవుతుందని భారత అత్యున్నత న్యాయస్థానం సీబీఐ అధికారులను ప్రశ్నించింది.సీఎం జగన్ బెయిల్ రద్దుతో సహా ఇతరంశాల్లో నమోదైన కేసుల విచారణను తెలుగు రాష్ట్రాల నుంచి బదిలీ చేయాలని ఎంపీ కనుమూరి రఘురామ వేసిన వేర్వేరు పిటిషన్లపై సుప్రీం కోర్టులో జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ దీపాంకర్ దత్తా ధర్మాసం శుక్రవారం విచారణ జరిపింది,జగన్‌పై ఆర్థిక నేరాల కేసులు విచారణ ఎందుకు ఆలస్యమవుతుందని సుప్రీంకోర్టు ధర్మాసనం ప్రశ్నించింది.ఇందుకు తాము బాధ్యులం కాదని సీబీఐ తరపున సొలిసిటర్ జనరల్ తుషార్‌మెహతా న్యాయస్థానానికి తెలిపారు.ఇందుకు ఎవ్వరు బాధ్యత వహిస్తారని ప్రశ్నించింది.దిగువ కోర్టు వాయిదాలతో తమకు సంబంధంలేదని తుషార్ మెహతా దర్యాప్తు సంస్థకు సంబంధం లేకపోతే ఎవ్వరికి ఉంటుందని జస్టిస్ సంజీవ్ ఖన్నా ప్రశ్నించారు.ప్రజా ప్రతినిధులపై దాఖలైన పిటిషన్‌లను వేగంగా విచారించాలని సుప్రీం కోర్టు ఇచ్చిన ఆదేశాల మేరకు తెలంగాణా హైకోర్టు జారీ చేసిన ఉత్తర్వులను ఈ సందర్భంగా సీఎం జగన్ తరపు న్యాయవాదులు ధర్మాసనం దృష్టికి తీసుకుని వెళ్ళారు.అందకని విచారణ త్వరగా ముగించాలని కోరారు.హైకోర్టు సుమోటోగా ఆదేశాలు ఇచ్చినందున మూడు నెలలు గడువు ఇవ్వాలని ఆ తరువాత పరిశీలన జరపాలని వాదించారు.పిటిషనర్ వైకాంగ్రెస్‌పార్టీ తరపున ఎంపీగా ఎన్నికయ్యారని జగన్ న్యాయవాది నిరంజన్‌రెడ్డి సుప్రీం కోర్టు ధర్మాపనానికి వివరించారు.ఆయనపై పార్టీ పలు అభియోగాలతో చర్యలు తీసుకుందని అనర్హత పిటిషన్ దాఖలు చేసిందని వివరించారు.అందువలన రాజకీయ కక్షలతో ఇటువంటి చర్యలకు పాల్పడుతున్నారని వివరించారు.

# చంద్రబాబు స్కిల్ కేసు విచారణ ఫిబ్రవరి 12కు వాయిదా

**విజయవాడ,జనవరి19,ప్రభాతవార్తప్రతినిధి:** స్కిల్ డెవలప్‌మెంట్ స్కాం కేసులో మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బెయిల్ పిటిషన్ రద్దుపై శుక్రవారం విచారణ జరిపింది.ఈ కేసు తదుపరి విచారణను ఫిబ్రవరి12వ తేదికి వాయిదా వేసింది.స్కిల్ డెవలప్‌మెంట్ స్కాంలో చంద్రబాబు కీలక నిందితునిగా ఉన్నారు.ఈ కేసులో విజయవాడ ఎసీబీ కోర్టు ఆయనకు రాజమండ్రి సెంట్రల్ జైలు జ్యూడిషియల్ రిమాండ్ విధించింది.ఈ కేసులో ఆయనకు ఏసీబీ బెయిల్ ఇవ్వకపోవడంతో ఆయనక ఏపీ హైకోర్టు ఆశ్రయించారు.అనారోగ్య కారణాల ఆధారంగా చంద్రబాబుకు ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఆయన ముందు షరతులతో కూడిన బెయిల్,తరువాత సాధారణ బెయిల్ మంజూరు చేసింది.ఈ బెయిల్‌ను సవాల్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వేసిన పిటిషన్ నేడు సుప్రీం కోర్టులో విచారణకు వచ్చింది.జస్టిస్ బేల ఎం త్రివేది,జస్టిస్ పంకజ్ మిట్టల్‌తో కూడిన ధర్మాసనం విచారణ జరిపింది.నిందితుడి తరపున కౌంటరు దాఖలు చేయాలని సుప్రీం కోర్టు ఆయన తరపు న్యాయవాదులను ఆదేశించింది.ఈ కేసులో నిందితుడు చంద్రబాబు తరపు న్యాయవాదులు సమయం ధర్మాసనాన్ని విచారణ సందర్భంలో కోరారు.అందుకు ధర్మాసనం అంగీకరించింది. కేసును వచ్చే నెల 12కు వాయిదా వేసింది.

# రాష్ట్రంలో మాఫియా రాజ్యమేలుతోంది

## టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు



**వెంకటగిరి, జనవరి 19, ప్రభాతవార్త** రాష్ట్రంలో మాఫియా రాజ్యమేలుతోందని టిడిపి జాతీయ అధ్యక్షులు నారాచంద్రబాబు నాయుడు మండిపడ్డారు. వెంకటగిరిలో నిర్వహించిన రా కదలిరా బహిరంగ సభలో చంద్రబాబు నాయుడు పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో ఇసుక మాఫియా ఎక్కువగా ఉందన్నారు. ఉమ్మడి నెల్లూరుజిల్లా వెంకటగిరి సర్వేపల్లి నియోజకవర్గాల్లో మైనింగ్ మాఫి యా అడ్డు అదుపు లేకుండా సాగుతున్నట్లు తెలిపారు. శేషాచలం అడవుల్లో ఎర్రచందనం స్మగ్లింగ్ జోరుగాసాగుతున్నట్లు తెలిపారు.ఎమ్మెల్యే టికెట్ ఇచ్చినట్లు తెలిపారు. ఎర్ర చందనంస్మగ్లింగ్ జరక్కుండా తాను పూర్తిస్థాయిలోఅరికడితే ఇప్పుడు విచ్చలవిడిగా స్మగ్లింగ్ సాగుతున్నట్లు తెలిపారు. పెద్దపాటి నగరాల్లో ఉన్న విలువైన భూములను తాకట్టు పెట్టి అప్పులు తీసుకొచ్చిస్వాహాచేస్తున్నట్లువిమర్శించారు.రాష్ట్రంలో తుగ్లక్ పాలన జరుగుతున్నట్లు విమర్శించారు. అభివృద్ధి పనులు ముందుకు సాగకపోగా వెనుకబడిపోతున్నట్లు తెలిపారు. చెన్నై, తిరుపతి, నెల్లూరు నగరాలను కారిడార్‌గా చేయాలనుకుంటే వైసిపి ప్రభుత్వం వచ్చినతర్వాతవాటిగురించిపట్టించుకోలేదన్నారు. మూడురాజధానులపేరుతో రాజధాని లేకుండా, అభివృద్ధిలేకుంగా నాశనం చేసినట్లు విమర్శించారు. వెంకటగిరి పట్టణంలోని హ్యాండ్లూమ్ టెక్నాలజీ వద్ద స్కిల్ డెవలప్మెంట్ సెంటర్‌ను ఏర్పాటు చేయించే బాధ్యత తెలుగుదేశం ప్రభుత్వం తీసుకుంటుందని తెలిపారు. స్కిల్ డెవలప్మెంట్ కేంద్రం కావాలని ఎమ్మెల్యే ఆనం కోరారని ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తానని తెలిపారు. సోమశిల స్వర్ణముఃః కెనాల్ పనులను పూర్తి చేయిస్తానని తెలిపారు. గూడూరును నెల్లూరు జిల్లాలో కలపాలని మాజీ ఎమ్మెల్యే సునీల్ కుమార్ చంద్రబాబు నాయుడును విజ్ఞప్తి చేసారు. సమావేశంలో కేంద్ర మాజీ మంత్రి పనబాక లక్ష్మి, ఎమ్మెల్యేలు ఆనం రామనారాయణ రెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు కురుగొండ్ల రామకృష్ణ, పాశం సునీల్ కుమార్, నాయకులు పాల్గొన్నారు.

# 'కోడి కత్తి' కేసులో అసలు ముద్దాయి జగనే

- కోర్టుకు హాజరవ్వకుండా శ్రీను జీవితాన్ని నాశనంచేస్తున్నారు
- అంబేద్కర్ విగ్రహాన్ని తాకే అర్హత సిఎంకు లేదు
- కోడి కత్తి శ్రీను తల్లి దీక్షకు మద్దతుగా టిడిపి దళిత నేతల నిరాహార దీక్ష

**అమరావతి, జనవరి 19, ప్రభాతవార్త ప్రతినిధి:** కోడికత్తి కేసులో ఎన్ఐఎ నిశితంగా పరిశీలిస్తే అసలుముద్దాయి సిఎం జగన్‌రెడ్డి అని టిడిపి నేతలు అన్నారు. కోడికత్తి శ్రీను తల్లి దీక్షకుమద్దతుగా టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు వర్ల రామయ్య ఆధ్వర్యంలో ఆపార్టీ దళిత నేతలు ఇక్కడి పార్టీ కార్యాలయంలో నిరాహార దీక్ష చేపట్టారు..ఈదీక్షలో ఐదేళ్లుగా దళితులపై దాడులకు సంబంధించిన ఫొటోలను ప్రదర్శించారు. రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు మాట్లాడుతూ, కోడికత్తితో పొడిపించుకుని ఎన్నికల్లో లబ్ధిపొందిన జగన్‌రెడ్డి, తనవల్ల 5 ఏళ్లుగా అన్యాంగా జైలులో మగ్గిపోతున్న కోడికత్తి శ్రీనుని మాత్రం బయటకు రానీయటం లేదన్నారు. దళిత యువకుడు శ్రీనివాస్‌నుప్రలోభపెట్టి, అతనితో భుజంపై కోడికత్తితో పొడిపించుకుని, ఎన్నికల్లో లబ్ధిపొంది సిఎం అయ్యారన్నారు. చివరికి తనవల్ల జైలుపాలై,చేయని నేరానికి అన్యాయంగా 5ఏళ్ల నుంచి జైల్లో మగ్గిపోతునన శ్రీనుకి జగన్‌రెడ్డి చేసిందేమిటని అన్నారు.. జగన్‌రెడ్డి పథకం ప్రకారమే శ్రీను కోడికత్తి నిందితుడిగా మారాడన్నారు. శ్రీను విషయంలో జగన్‌రెడ్డి అనుసరిస్తున్న వైఖరిని బట్టి, ఆయనకు దళితులపై ఎంత ప్రేమ ఉందో అర్థంచేసుకోవచ్చన్నారు. కోడికత్తి ఘటన జరిగాక జగన్‌రెడ్డి ఏపి పోలీసులపై తనకు నమ్మకం లేదని కేసు విచారణను ఎన్ఐఏకు ఇవ్వాలని డిమాండ్ చేశారు.. ఆ ప్రకారంగానే ఎన్ఐఎ కోడికత్తి కేసును తరవుగా విచారించి దానిలోఎలాంటి రాజకీయ దురుద్దేశాలు వ్యక్తుల ప్రమేయం లేదని తేల్చి, కోర్టుకునివేదిక ఇచ్చిందన్నారు. దాన్నిచాలెంజ్ చేసి జగన్‌రెడ్డి మరలా విచారించాలంటూ కోర్టుకు హాజరుకాకుండా, అమాయకుడైన శ్రీనుని దురా మ్రర్గంగా జైల్లో ఉండేట్టు చేశారన్నారు. కార్యక్రమంలో వర్ల రామయ్య, మాజీమంత్రి కిమిడి కళావెంకట్రావు మాట్లాడుతూ, ఇలాంటి ఘటనలు చూశాక అంబేద్కర్ విగ్రహాన్ని తాకే అర్హత ఆయనకు లేదని చెప్పకతప్పటం లేదన్నారు. టిడిపి అధికార ప్రతినిధి పిల్లి మాణిక్యరావు, మోకా ఆనంద్‌సాగర్, సంతనూతలపాడు టిడిపి ఇన్‌చార్జి బిఎన్ విజయకుమార్,
టిడిపి రాష్ట్ర పార్టీ కార్యదర్శి దేవతోటి నాగరాజు, నేతలు కోడూరి అఖిల్, జ్యోతిబసు, దయారత్నం, కోటేశ్వరరావు, దళితనాయకుడు పులి చిన్నా, బేతపూడి సుధాకర్, బొక్కా నాగరాజు, సురేష్, పెద్దబ్బాయ్, ప్రభాకర్, శ్రీను, పీటర్ పాల్ తదితరులున్నారు.



టిడిపి కార్యాలయంలో దళిత నేతల నిరాహార దీక్షాశిబిరంలో మాట్లాడుతున్న అచ్చెన్నాయుడు

# వ్యవసాయంలో యాంత్రీకరణ ముఖ్యం

## వ్యవసాయ మంత్రి తుమ్మల

**హైదరాబాద్, జనవరి 19, ప్రభాతవార్త :** కూలీల కొరత, వారి ఖర్చు పెరిగిన నేపథ్యంలో వ్యవసాయంలో యాంత్రీకరణ ముఖ్యమని వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరావు అన్నారు. చెన్నై, హైదరాబాద్‌లోని జర్మన్ కాన్సులేట్ జనరల్ మైఖేలా కుచ్లర్, అమిత్‌దేశాయ్‌లు శుక్రవారం మంత్రితో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణలో ఆహార ప్రాసెసింగ్ పరిశ్రమను బలోపేతం చేయడానికి సహకారం, మద్దతు ఇవ్వాలని కోరారు. అంతేకాకుండా వ్యవసాయం లో సాంకేతికతలకు, మార్కెట్ అభివృద్ధి, కోల్డ్ స్టోరేజీలలో మౌలిక సదుపాయాలను అందించాలన్నారు. రైతుల ప్రయోజనాల దృష్ట్యా తెలంగాణలో వ్యవసాయ మార్కెటింగ్‌ను బలోపేతం చేసేందుకు ఇండో జర్మన్ ప్రాజెక్టును అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు.

# గ్రామీణ విద్యార్థులు చదవలేకపోతున్నారు.. లెక్కలు కూడా చేయలేకపోతున్నారు!

## ఎఎస్ఇఆర్-2023 నివేదికలో వెల్లడి

**హైదరాబాద్, జనవరి 18, ప్రభాతవార్త:** తెలంగాణ గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులు చదవలేకపోవడంతోపాటు.. గణితంలోనూ చాలా వెనుకబడి ఉన్నారు. యాన్యువల్ స్టేటస్ ఆఫ్ ఎడ్యుకేషన్ రిపోర్ట్(ఏఎస్ఈఆర్)-2023 నివేదికను కేంద్రం బహిర్గతం చేసింది. దేశంలోని 26 రాష్ట్రాల్లోని 28 జిల్లాల్లో నిర్వహించారు. అందులో 14 నుంచి 18 సంవత్సరాల లోపు ఉన్న 34,745 మంది విద్యార్థుల నుంచి వివరాలను సేకరించారు.
సర్వేలో భాగంగా ప్రధాన రాష్ట్రాల్లోని ఒక గ్రామీణ జిల్లాలో సర్వే నిర్వహించారు. అసర్ వార్షిక విద్యా నివేదిక బియాండ్ బేసిక్స్-2023 నివేదికను అధికారులు విడుదల చేశారు. 5 నుంచి 16 సంవత్సరాల విద్యార్థుల చదువు, అభ్యాస స్థితిపై ఈ సర్వే నిర్వహిస్తుండగా.. ఈసారి దేశంలోని గ్రామీణ ప్రాంతాల్లోని 14 నుంచి 18 సంవత్సరాల యువతపై ఈ సర్వే దృష్టి సారించింది. 2017లోనూ ఈ వయస్సు విద్యార్థులపై సర్వే నిర్వహించారు. 2005లో మొదటిసారిగా సర్వే నిర్వహించగా.. ఆ తరువాత 2014 వరకు ప్రతి ఏటా నిర్వహించారు. కానీ 2016 నుంచి ఒక ఏడాది మార్చి మరో ఏడాదిలో సర్వేను నిర్వహిస్తూ వస్తున్నారు.

